అరెకపూడి గాంధీకే మా మద్దతు..

ఆత్మీయ సమావేశంలో గాంధీకి మద్దతు తెలిపిన ప్రజలు

ఆత్మీయ సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీ

మాదాపూర్, నవంబర్ 23: ఎన్నికల ప్రచారంలో భాగంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మాట్లాడుతూ.. మాదాపూర్ డివిజన్‌ను ఎంతగానో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే గాంధీకే మా మద్దతు అని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఉండి అన్ని విధాల అండగా ఉంటాని ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ప్రజల సహకారంతోనే బీఆర్ఎస్ పార్టీ గెలుపొందుతుందని, మూడోసారి ముచ్చటగా గెలిపించి నియోజకవర్గంలో రెట్టింపు అభివృద్ధి జరిగేలా చూడాలన్నారు. శేరిలింగంపల్లిలో ఇప్పటి వరకు రూ.9 వేల కోట్ల నిధులతో అభివృద్ధి చేయడం జరిగిందని, మరోసారి ఆశీర్వదించి గెలిపించినట్లయితే తిరుగులేని అభివృద్ధి చేసి చూపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఉన్నారు.

గులాబీ జెండా ఎగరటం తథ్యం..

మియాపూర్ డివిజన్ టీఎన్ నగర్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్, నవంబర్ 23 : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మూడోసారి గులాబీ జెండా ఎగరటం తథ్యమని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు విస్తృత అభివృద్ధి అభ్యర్థి గాంధీని అధిక మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని టీఎన్ నగర్‌లో గురువారం విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ డివిజన్‌లన్నింటి అభివృద్ధికి అధిక ప్రాధాన్యత, కోట్లాది నిధులను కేటాయించి పురోగతి దిశగా నడిపించిన ఘనత ఎమ్మెల్యే గాంధీ దేనన్నారు. ప్రజలంతా మరోమారు తమ సంపూర్ణ మద్దతును బీఆర్ఎస్ అభ్యర్థికి అందించి అసెంబ్లీకి పంపించాలని కార్పొరేటర్ శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు. అభ్యర్థి గాంధీకి మద్దతుగా వివేకానందనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి ఆధ్వర్యంలో విప్ కుటుంబ సభ్యులు పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ మంజులరెడ్డి

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

కొండాపూర్, నవంబర్ 23 : నియోజకవర్గం అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ఆమె ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన అరెకపూడి గాంధీకి ఓటేసి గెలిపించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమాలను దృష్టిలో పెట్టుకుని ఓటెయ్యాలని ప్రజలను కోరారు. వారంటీలు లేని గ్యారెంటీలతో అనేక మంది ఓట్లు అడిగేందుకు వస్తున్నారని, అలాంటి వారి మాయమాటలు నమ్మొద్దన్నారు. బంగారు భవిష్యత్తు బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించేందుకు అరెకపూడి గాంధీ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

అందరిచూపు బీఆర్ఎస్ వైపు

శేరిలింగంపల్లి, నవంబర్ 23: అందరిచూపు బీఆర్ఎస్ వైపు ఉందని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. ఖాజగూడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నలగండ్లకు చెందిన 30 మంది మాజీ కార్పొరేటర్ సాయిబాబా ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతున్నఅనేక మంది పార్టీలకు అతీతంగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాగం జంగయ్య యాదవ్, తురు మలేశ్ తదితరులు పాల్గొన్నారు.



నలగండ్ల ప్రాంతానికి చెందిన పలువురు నాయకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా



వివేకానందనగర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ రోజాదేవి, గాంధీ కుటుంబ సభ్యులు

కారు గుర్తుకు ఓటేద్దాం..

బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీకి మద్దతుగా ఆల్విన్ కాలనీ డివిజన్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ?? కారు గుర్తుకు ఓటు వేసి గాంధీని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ప్రభుత్వం విశేషమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని డివిజన్‌లో ప్రతి గడపకు లబ్ధి కలిగిందని, బీఆర్ఎస్‌ను గెలిపించుకుని సంక్షేమ పథకాలను కొనసాగించుకోవాలని కార్పొరేటర్ దొడ్ల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు.

– మియాపూర్, నవంబర్ 23

నారాయణ సేవా కార్యక్రమంలో విప్ గాంధీ

మియాపూర్ డివిజన్ ప్రశాంత్‌నగర్‌లో భగవాన్ సత్యసాయి 98 వ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన నారాయణ సేవా కార్యక్రమంలో విప్ అరెకపూడి గాంధీ పాల్గొన్నారు. అనంతరం విప్ గాంధీ మాట్లాడుతూ.. మానవ సేవయే మాధవ సేవని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి ట్రస్ట్ సభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

– మియాపూర్, నవంబర్23

రేపు బ్రాహ్మణ కార్తిక సమారాధన

మియాపూర్, నవంబర్ 23 : శ్రీ వేద వ్యాస సేవా సంస్థ భాగ్యనగర్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ కార్తిక వన సమారాధన, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని శనివారం మియాపూర్‌లోని నరేన్ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి కలగ రాఘవశర్మ గురువారం తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజాదికాలు ఉంటాయి.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

మేడ్చల్, నవంబరు 23: పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత అన్నారు. గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ క్యాంపస్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అనురాగ్ రెడ్డి, సరోజ, పీఆర్వో రవిసుధాకర్, ఏవో హరి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రైవ్ డే పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, విద్యార్థులు

పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద

గట్టి నిఘాను ఏర్పాటు చేయాలి

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 23: పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద గట్టి నిఘాను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు దీపక్ మిశ్రా సూచించారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లపై ఎన్నికల రాష్ట్ర పోలీస్ ప్రత్యేక పరిశీలకులు దీపక్ మిశ్రా ఎన్నికల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లోకి ఎలక్షన్ కమిషన్ పాసులు కలిగి ఉన్న వారిని మినహాయించి ఇతరులను ఎవరిని లోనికి అనుమతించకూడదని, మొబైల్ ఫోన్లను పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించకుడదని ఆదేశించారు.జిల్లాలో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించాలని సూచించారు. అంతకు ముందు జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లపై కలెక్టర్ గౌతమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర పరిశీలకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు ఎస్.కె.జైన్, పూర్వాగార్గ్, అమన్ మిట్టల్, పోలీస్ పరిశీలికులు నేహా యాదవ్,జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు దీపక్ మిశ్రా, పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్